# కారుకు ఓటేస్తేనే అభివృద్ధి

- రాష్ట్ర సమాచార, పౌరసంబంధాలు, గనులు, భూగర్భ వనరుల శాఖల మంత్రి డాక్టర్ పట్నం మహేందర్‌రెడ్డి
- బొంరాస్‌పేట మండలంలోని ఏర్పు మళ్ల, దుద్యాల మండల కేంద్రంలో జోరుగా ఇంటింటి ప్రచారం



ఏర్పుమళ్లలో వృద్ధురాలికి ఈవీఎంలో ఓటు ఎలా వేయాలో చూపుతున్న మంత్రి మహేందర్‌రెడ్డి

బొంరాస్‌పేట, నవంబర్ 27 : అభివృద్ధి, సంక్షేమ పథకాలు కొనసాగాలంటే కారు గుర్తుకు ఓటేసి బీఆ ర్ఎస్ పార్టీని గెలిపించాలని రాష్ట్ర సమాచార, పౌర సంబంధాలు, గనులు, భూగర్భ వనరుల శాఖల మంత్రి డాక్టర్ పట్నం మహేందర్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలంలో ఏర్పుమళ్ల గ్రామంలో, దుద్యాల మండల కేంద్రంలో మంత్రి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. నమూనా ఈవీఎంను చూపించి కారు గుర్తుకు ఎలా ఓటు వేయాలో ఓట ర్లకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికలు తెలంగాణ భవిష్యత్తును నిర్ణయించేవని, ప్రజలు మోసపోయి కాంగ్రెస్‌కు ఓటేస్తే అభివృద్ధి కుంటుపడి, సంక్షేమం ఆగిపోతుందని అని అన్నారు. గత ఎన్నికల్లో ఇచ్చి న హామీలతోపాటు ఇవ్వని అనేక హామీలను బీఆ ర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిందని గుర్తు చేశారు. ఆసరా పింఛన్ రూ.5 వేలకు పెంపు, రూ.400లకే గ్యాస్ సిలిండర్, సౌభాగ్యలక్ష్మి పథకం కింద మహి ళలకు రూ.3 వేల ఆర్థిక సహాయం, రూ.15 లక్ష లతో కేసీఆర్ బీమా పథకం వంటి అనేక పథకా లను ఎన్నికల్లో గెలిచిన వెంటనే సీఎం కేసీఆర్ అమలు చేస్తారని ఓటర్లకు ఆయన వివరించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కోట్ల యాదగిరి, రైతుబంధు సమితి మండలాధ్యక్షుడు మహేందర్‌రెడ్డి, ఎంపీటీసీ వెంకటమ్మ, సర్పంచ్ పార్వతమ్మ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా దుద్యాలలో మండల ఎన్నికల ఇన్‌చార్జ్ లింగంపల్లి కిషన్‌రావు, పార్టీ నాయకులు బసిరెడ్డి, కవిత, యూనుస్ తదితరులతో సమావేశమై ఎన్నికల ప్రచారాన్ని సమీక్షించారు. రెండు రోజులపాటు ప్రచారాన్ని ఉధృతం చేయాలని సూచించారు.

# ప్రియాంకాగాంధీ సభ అట్టర్ ఫ్లాప్

- ఓడిపోతున్నామనే భయంతోనే దాడులకు పాల్పడుతున్న కాంగ్రెస్ నాయకులు
- మంత్రి మహేందర్‌రెడ్డి

కొడంగల్, నవంబర్ 27: కాంగ్రెస్ నాయకురాలు ప్రియాంకాగాంధీ సభ అట్టర్ ఫ్లాప్ అయ్యిందని మంత్రి మహేందర్‌రెడ్డి అన్నారు. సోమవారం కొడంగల్‌లోని ఒక ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కోస్గి పట్టణంలో కాంగ్రెస్ నాయకురాలు ప్రియాంకాగాంధీ సభకు ప్రజా స్పందన కరువైందన్నారు. సభకు తాండూరు, పరిగి, నారాయణపేటతోపాటు కర్ణాటక ప్రజ లను కూడా తరలించారన్నారు. నియోజకవర్గ ప్రజలు వచ్చేందుకు ఇష్టపడకపోవడంతో ఇతర ప్రాంతాల నుంచి తీసుకొ చ్చారన్నారు. ఓడిపోతామనే భయంతోనే కాంగ్రెస్ వర్గీ యులు బీఆర్ఎస్ నాయకులపై దాడులకు పాల్పడుతున్నారన్నారు. హైదరాబాద్ నుంచి ప్రత్యేకంగా గూండాలను రప్పించి ఇక్కడి ప్రశాంత వాతావరణాన్ని చెదరగొడుతున్నారని ఆరోపించారు. బెదిరిస్తే భయపడే రోజులు పోయాయని, మరో రెండు రోజుల్లో కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పేందుకు ప్రజల సిద్ధంగా ఉన్నారన్నారు. జీహెచ్ఎంసీ మాజీ డిప్యూటీ మేయర్ ఫసి యుద్దీన్‌పై జరిగిన దాడిని ఖండించారు. పట్నం నరేందర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించా లన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కరాటే రాజు, మున్సిపల్ కౌన్సి లర్ మధుసూదన్‌రావు యాదవ్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు రమేశ్‌బాబుతో పాటుబీఆర్ ఎస్ నాయకులు దేశ్యానాయక్, నవాజోద్దిన్, నర్సింహనాయక్, రాముునాయక్ పాల్గొన్నారు.



## నేడు మద్దూర్‌కు మంత్రి హరీశ్‌రావు రాక

కొడంగల్, నవంబర్ 27: బీఆర్ఎస్ అభ్యర్థి పట్నం నరేం దర్‌రెడ్డికి మద్దతుగా రాష్ట్ర ఆర్థిక, వైద్యారోగ్యశాఖల మంత్రి హరీశ్‌రావు మంగళవా రం మద్దూర్ మండలంలో పర్య టించి ప్రచారం చేయనున్నారు. మధ్యాహ్నం 12 గంట లకు మం డల కేంద్రంలోని కూడలిలో మంత్రి మహేంద ర్‌రెడ్డి, ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డితో కలిసి ఎన్నికల ప్రచా రంలో పాల్గొననున్నారు.

# దళితుల పక్షపాతి సీఎం కేసీఆర్

- మల్లికార్జునగిరి, పంచలింగాల్ గ్రామాలకు చెందిన దళితులు
- ముఖ్యమంత్రి చిత్రపటాలకు క్షీరాభిషేకాలు

మర్పల్లి, నవంబర్ 27 : వికారాబాద్ నియోజకవర్గంలోని దళిత కుటుంబాలకు దళితబంధు పథకాన్ని ఒకేసారి వర్తింపజేస్తామని ముఖ్యమంత్రి ప్రకటించడాన్ని హర్షిస్తూ మండలంలోని మల్లికార్జుగిరి, పంచలింగాల్ గ్రామాలకు చెందిన హరిజన కుటుంబాలు, దళిత సంఘాల నాయకులు సోమవారం సీఎం కేసీఆర్ చిత్రపటాలకు క్షీరాభిషే కాలు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ లక్ష్మయ్య, యువనాయకుడు శంకర్‌రెడ్డి మాట్లాడుతూ దళితుల పక్షపాతి సీఎం కేసీఆర్ అని కొనియాడారు. బీఆర్ఎస్‌తోనే గ్రామాల అభి వృద్ధితోపాటు అ న్ని వర్గాలకు సంక్షేమ పథకాలు అందుతాయన్నారు. కేసీఆ ర్‌ను మూడోసారి సీఎంగా ..రెం డోసారి ఎమ్మెల్యేగా ఆనంద్‌ను కారుగు ర్తుకు ఓటువేసి భారీ మెజార్టీతో గెలిపించుకుని మరింత అభివృద్ధి చేసు కుంటామన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాందాస్‌గౌడ్, మాజీ ఎంపీటీసీ అశోక్, మాజీ ఉప సర్పంచ్ మహేందర్, నాయకులు మొగులయ్య, సంజీవ్‌యాదవ్, ప్రవీణ్, ప్రకాశ్, బీఆర్ఎస్ శ్రేణులు, దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు.



పంచలింగాల్‌లో సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న దళిత నాయకులు

## పోలింగ్‌కు అంతా సిద్ధం

వికారాబాద్, నవంబర్ 27 (నమస్తే తెలంగాణ): ఈనెల 30న జరుగనున్న అసెంబ్లీ ఎన్నికల పోలింగ్‌కు అన్ని ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ నారాయణ రెడ్డి తెలిపారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఎన్నికల ఏర్పాట్లపై పత్రిక విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు సాయంత్రం 5 గంటలతో ఎన్నికల ప్రచారం ముగుస్తుందని.. ఆ తర్వాత రాజకీయ పార్టీలు, అభ్యర్థులు ఎక్కడా సమావేశాలు, ర్యాలీలు, వాహనాల ద్వారా ప్రచారం చేయొద్దన్నారు. నేడు సాయంత్రం 5 గంటల నుంచి ఈనెల 30 వరకు జిల్లాలో 144 సెక్షన్ అమల్లో ఉంటుందన్నారు. సోషల్ మీడియా, పత్రికల్లో, ఎలక్ట్రానిక్ మీడియాలో ప్రచారం చేయొద్దన్నారు.




# కాంగ్రెస్ నాయకుల గూండాయిజం..

ఓడిపోతామనే భయంతోనే వికారాబాద్‌లోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంపై దాడి



కాంగ్రెస్ దాడిని నిరసిస్తూ ధర్నా చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు, మీడియాతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆనంద్

వికారాబాద్, నవంబర్ 27(నమస్తే తెలంగాణ) : వికారాబాద్ లో కాంగ్రెస్ నాయకులు దౌర్జన్యానికి పాల్పడ్డారు. వికారాబాద్ పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో డబ్బులు పంచుతున్నా రంటూ ఆరోపిస్తూ వందలాది మంది కాంగ్రెస్ నాయకులు పార్టీ ఆఫీస్‌పై దాడికి పాల్పడ్డారు. కాంగ్రెస్ నాయకుల దాడి విషయం తెలిసిన వికా రాబాద్ ఎమ్మెల్యే ఆనంద్ పార్టీ కార్యాలయానికి చేరుకోగా.. ఎమ్మెల్యేపై కాంగ్రెస్ నాయకులు అను చిత వ్యాఖ్యలు చేస్తూ దుర్భాషలాడారు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ శ్రేణులు భారీగా తరలిరా వడంతో బీఆర్ఎస్-కాంగ్రెస్ నాయకుల మధ్య తీవ్ర వాగ్వివాదం చోటుచేసుకున్నది. పోలీసులు చేరుకొని ఇరువర్గాలను చెదరగొట్టారు. అనం తరం పార్టీ కార్యాలయంలోకి వచ్చి దౌర్జన్యానికి పాల్పడిన కాంగ్రెస్ నాయకులను వెంటనే అరెస్ట్ చేయాలంటూ బీఆర్ఎస్ నాయకులు వికారాబాద్ పట్టణంలోని మర్రి చెన్నారెడ్డి విగ్రహం వద్ద ధర్నా చేశారు. అనంతరం ఎమ్మెల్యే ఆనంద్ మీడియాతో మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ముచ్చటగా మూడోసారి కూడా ఓడిపోతున్నామనే భయం పట్టుకోవడంతోనే కాంగ్రెస్ పార్టీ నాయకులు మా పార్టీ కార్యాలయంపై దాడులు చేశారని ఆరోపించారు.. తాము ఏమైనా తప్పుచేస్తే శాంతియుతంగా, చట్టపరంగా ఫిర్యాదులు చేయాలి తప్ప రౌడీయిజం చేయడం సరికాదన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు పదుల సంఖ్యలో ఉన్నారని, బీఆర్ఎస్ పార్టీ సైన్యం వందల సంఖ్యలో ఉన్నారని హెచ్చరించారు. బీఆర్ఎస్ పార్టీ క్రమ శిక్షణ గల పార్టీ అని బీఆర్ఎస్ శ్రేణులు నిబద్ధతతో పని చేస్తున్నార న్నారు. కాంగ్రెస్ నాయకులు గతంలో కూడా గూండా యిజం చేశారని, అదే తీరుతో వ్యవహరిస్తున్నారన్నారు. కాంగ్రెస్ ఓడిపోవడం ఖాయం అయినందునే ఈ దాడు లకు పూనుకుంటున్నారని తెలిపారు. కాంగ్రెస్ నాయకులు రాంచంద్రారెడ్డి, కిషన్‌నాయక్, పర శురాం, రమేష్‌కుమార్‌లు బూతులు తిడుతూ భౌతి కంగా దాడులు చేశారన్నారు. వారిపై పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.